ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 20-6-1971

మమతకు సంకెళ్ళు

గతవారం తరువాయి

మరోసారి మోహన్ గదిలోకి వచ్చి వెళ్ళింది రుక్మిణమ్మ. మోహన్ అలసటగా పడుకొని ఉన్నాడు.

"నిద్రపోతున్నావా మోహన్?" అడిగింది దావిద.

"లేదమ్మా అలసటగా వుంది" పడుకునే జవాబిచ్చాడు మోహన్ "రాత్రి తావలసినంత నిద్రపోవ్వగాని లేచి రెడీ అవు" అంది ఆజ్ఞాపిస్తున్నట్లు.

మోహన్ తలివైపు తిరిగాడు.

పట్టుచీర కట్టుకొని, నగలు పెట్టుకొని రెడీగా వస్తామని కబురు చేశాను లేవాళ్ళు లిస్తుకు"

"కమిందమ్మా నేను రాలేను" అన్నాడు

"లేదు నువ్వురావాలి. నా మాటమీద ఏమాత్రం విలువవున్నా వచ్చి తీరాలి వెంటనే విమానాలో వస్తాను రెడీగా వుండు" వెళ్ళి పోయిందావిద.

మోహన్ మదిలో శ్యామల వెదిలింది "అమ్మకు చెప్పెయ్యాలి" అనుకొన్నాడు కానీ ఆ అవకాశం ఇవ్వలేదావిద. యాంత్రికంగా తయారై వెళ్ళి మూలకు వెళ్ళి కనీసం అమ్మాయిని తలెత్తైనా చూడలేదు.

ఇంటికి వస్తూండగా దారిలో "అమ్మాయి వచ్చగా, కుందనపు తీగెలాగుంది బి. ఏ చదివింది ఏం తక్కువైంది? వెంటనే పదవుపనుకున్నాను పిల్లనచ్చింది.కానీ నిన్ను అడిగి చెప్పాలని, ఆగాను" అంది విద

"వాకు నచ్చలేదమ్మా" విసుగ్గా అన్నాడు.

"ఏం ఎందుకు నచ్చలేదు"

[illegible] చూడలేదనటం. నిన్న వెళ్ళాడ ఆ పాళ్ళు ఒకమ్మాయి శ్యామల అని ఆమె నాకు నచ్చింది వెళ్ళాడతానని మాట యిచ్చి వచ్చాను" అన్నాడు. కాదు పోర్టికోలో వచ్చి ఆగింది. అంతవరకు ఉల్లాసం ఉరకలు వేసున్న ఆవిద మోహన చిటపట లాడింది. అయినా అవన్నీ మనసులోనే దాచుకొంటూ లోనికి దారి తీసింది. మోహన్ కారు షెడ్‌లో పెట్టి వచ్చే సరికి డ్రెస్సయినా మార్చుకొనుండా కుర్చీలో అలాగే కూర్చుండి పోయిందావిద. అతను వచ్చి అమె ఎదురుగా కూర్చున్నాడు.

"ఇంతకీ ఆ అమ్మాయి ఏం చదువుకుంది"

"దవ తరగతి"

"పిల్ల తెలుగా బాగుంటుందా?" అడిగిందావిద.

"అదమ్మా కొన్ని నల్లగా ఉంటుంది. మరీ అందగత్తె కాదులే" అని జవాబిచ్చాడు.

"మరి నీకేలా నచ్చింది మోహన్?" మాట్లాడలేదతను.

"నారు మాతం నచ్చలేదు"

లేచి నిల్చున్నాడు

"క్షమించమ్మా. ఇంతవరకు, నీ మాట కాస్త అలక్ష్యంగా విన్నా, ఏనాడు అవ దాటలేదు. కానీ నన్ను క్షమించడానికని ఇష్టలొసారి అడుగుతున్నాను శ్యామలను

కుమారి స్వాతి

పెళ్ళాడి తీరవలసిందే," అలోచించకో అనేసి తన గదిలోకి వెళ్ళి పోయాడు

"ఏమిటిది ఇది నిజమా?

తన కొడుకు తను గీసిన గీటు దాటని మోహన్ ఇన్నెదిరిస్తున్నాడు నిజమా!"

అచేతనంగా అలాగే ఉండి పోయిందావిద.

. . .

ముడు రోజు లిద్దరి మధ్య ముభావం రాజ్యం చేసింది. ఈ నరికి మోహన్ మెత్తబడి.

"నీ యిష్టమే అమ్మా" అంటాడను కొంది

నిజంగా మోహన్ మనను "అమ్మ మాట కాదన్నానే" అని బాధపడుతుంది. పరుక్షణం.

"ఇది భారతదేశం నేను హిందూ స్త్రీని నా చిత్రం పరొకరివద్ద వుంటే నా భావి ఎలాగవుతుందో ఆలోచించండి"

అన్న శ్యామల మాటలు కలించే హృదయాన్నుకదిపు [illegible]

ఆ భావనల మధ్య మూడురోజులు మందకొడిగా సాగిపోయాయి.

"ఇక కొడుకు వద్ద తొలిసారిగా ఓడి పోయిన రుక్మిణమ్మ అతనితో రాజి పడటానికి నిశ్చయించుకొంది

ఆ సాయంకాలం మోహన్ బజారు నుండి రాగానే "తొందరగా రెడీ అవు మోహన్ బజారు వెళ్దాం" అంది అతి ప్రశాంతంగా "బజారుకా? దేనికమ్మా?" నాలుగు రోజులకు తనతో సాధారణంగా మాట్లాడ కల్గిన తల్లిని చూసి జాలివేసింది ఆ క్షణంలో ఆ విద ఏది చెప్తే అది చేసేసేవాడే.

"బట్టలు కొందాం మోహన్. లేపు

శ్యామల బాళ్ళాను వెళ్ళి వద్దాం" "అమ్మా నువ్వుపనకూ ఇగాఇప్పుడుకుంటున్నావా? శ్యామలను చూడాలనే ఇన్నీ ఎందుకు?"

"నువ్వు చూళావు నీకు నచ్చింది ఇక నాకు కొ వలసిందే ముందు మీ యిద్దరూ సుఖంగా ఉంటే చాలదా?" అంది మమత కళ్ళలో చిందినూ.

"అమ్మా నువ్వు దేవతవు" అన్నాడు అనందాతి శయంతో.

. . .

అంతర్జాతీయ చిత్రకళా పోటీకి చిత్రాలు పంపించాలి అతని మనసు చిత్రకళవైపు మళ్ళింది. వారం రోజులు తనను తాను మరచి రేగా మాతంగా చిత్రించుకొన్న దృశ్యాలను అద్భుత కళాఖండాలుగా తీర్చి దిద్దాడు అని టోకి జీవం చిందిస్తూ మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేది మనక మనక వెలుగులో గీసిన శ్యామల చిత్రం 'స్నానానంతరం' అన్న టైటిల్‌తో దాన్ని పోటికి పంపించాడు.

అతని హృదయంలో చిత్రకారుడు తొలగి పోగానే, శ్యామల ప్రవేశించింది

"నా రాణి నా జీవనంలో ప్రవేశించేందుకింకా నాలుగు రోజులు కావాలి" అనుకున్నాడు కలల అలలో తెలిపోతూ

* * *

నాలుగు రోజుల తరువాత అతడూహించినటుగా జీవనంలో అతి ప్రశాంతంగా ప్రవేశించింది శ్యామల.

రుక్మిణమ్మకి శ్యామల అనలు నచ్చలేదు. అవిడకి ముందు చదువు పోరా చదువు, అందం కావాలి చెక్కిన బొమ్మలు కావాలి కానీ సహజ సౌందర్యం ఆస్వాదించలేదావిద ఐనా మోహన్ కోసం ఒప్పుకొంది అందుకే మోహన్ లేని సమయంలో ఆ యింట ఇద్దరే మనుషులున్నా శ్మశాన నిశ్శబ్దం రాజ్యం చేస్తుంది శ్యామల అనిగతో [illegible] విజ పీటినా వలకదని గ్రహించి వూరుకొంది.

ఆరోజు అతనాఫీస్ నుంచి వచ్చేసరికి పంచంమీద అడ్డంగా పడుకొని "వేయి పడగలు" చదువుతోంది శ్యామల సాధారణంగా ఆ సమయానికి స్నానంచేసి రెడీగా అతనికోసం ఎదురు చూస్తుండేది ఆ రోజు చదువుకోడంలో మునిగి పోయిందేమో పరిసరాలు గ్రహించే స్థితిలోలేదు.

మోహన్ పడసంలో ఆశ్చర్యం తొంగి చూసింది.

"శ్యామలా నువ్వు వున్నకాలు చదువుతావా" అనడిగాడు. ఉలికి పాటుతో పుస్తకం మూసేసి

"అబ్బ అప్పుడే ఐదయిందా" అంది, ఏయిటి విశ్వనాథ సత్యనారాయణ పుస్తకాలు నీ కర్థమౌతాయా?"

"ఎందుకర్థంకావు? కాకపోతే ఎలా చదువుతాను" ఎదురు ప్రశ్నించింది. మోహన్ నిర్ఘాంత పోయాడు,

బదో తరగతి చదివిన శ్యామలలో విశ్వనాథ సత్యనారాయణ వర్ణనలు అర్థంచేసుకోనేటంత సంస్కృతి ఉంటుందనుకోలేదు.

"ఆ ఏముందులే వారి రచనల్లో వర్ణనలేగా" అన్నాడు.

"చదివి అర్థం చేసుకోగలిగితే ఆ వర్ణనలోనే వుందిమాధుర్యమంతా" అంది శ్యామల

ఆ రోజు శ్యామలను గృహిణిగా కాక మరో కోణంలో చూడగలిగాడు మోహన్ ఆమెలో భావలోని అందాలు ఆస్వాదించే శక్తివుంది దానికి పోత్సహమిస్తే ఆమె నాకు రచయితగానో విమర్శకు రాలిగానో తీర్చి దిద్దవచ్చు వెంటనే మోహన్ ఆలోచన వరోవైపు మళ్ళింది.

"శ్యామలకు చదువు చెప్పే...

అలోచన రాగానే ఆచరణలో పెట్టే స్వభావ మతనిది అక్షణమే అది అరగాలి

"శ్యామలా నేరోమాట చెప్తాను. నువ్వు కాదనకూడదు "

"ఏం ఎందుకు కాదన కూడదు? నాకూ ఆలోచించుకొని పనను వుంది ఆలోచించి యిష్టమైతేనే వింటాను" శ్యామల అంది

ని తెలియాడు మోహన్. చదువుకొని వాళ్ళకు ఆలోచన అనేది వుండదని.ఏదో యాంత్రికంగా బతుకు గడిపేసారనీ అతని అభిప్రాయం. కాని శ్యామల ఉబాటుతో అది అదృశ్యమై పోయింది

"సరే నీయిష్టమైతేనే చెయ్యి. నీకు చదువు చెప్పను. ప్రైవేట్‌గా చదివి మెట్రిక్ పరీక్షలు వ్రాయగలవా?"

"ఈ వయసులో చదువా? ఎదురు చూడనిది విన్నట్టు అదిరి పడింది

"ఏం నీ వయసేం పాతికా నలభయా? ఎందుకు చదవ కూడదు? ఈ వయసు వాళ్ళంతా ప్రైవేట్ స్కూల్ లో నా విడవరి

[illegible]

"చదవగలను" [illegible]

"పరే పుస్తకం పెన్ పట్టా"

"ఇప్పుడేనా?"

"అవును అలస్యమెందుకు?" అనాడు

అలా ప్రారంభిద్దామని దడువు సాయంకాలం ఆఫీసునుండి వచ్చింది మొదలు రాత్రి పది వరకు మోహన్ గుడువు అమె గమ్యురాలు.

"అబ్బనాకు నిద్రవస్తోంది " చెప్తున్న లెక్కల పుస్తకం మూసేసింది.

"శ్యామలా చెప్పుకోడం మూసేసింది గానే అన్నాడు.

తొమ్మిది" అంది కళ్ళుమూస్తూ

"ఇంకా గంట వరకు పుస్తకం విడవ కూడదు" అజ్ఞ

"పట్టుకొని నిద్రపోవద్దా? చిలిపిగా అడిగిందామె

"నీ తలిని తటలు తరువాత ప్రదర్శించవచ్చు పుస్తకం తెరు"

"తెరవటపోలే" నవ్వుతూ అమె

"శిక్షించబడతావు"

"శిక్షకు సిద్ధమే"

మరుక్షణం మోహన్ చెయ్యి శ్యామల చెవిని ఎడవుకు మార్చింది

"అబ్బ ఏమిటిది?"

"శిక్షకు సిద్ధపడ్డావుగా"

"వద్దులండి చదువుతాను" అంటు పుస్తకం వుచ్చుకొంది.

"అలా దారికి రావాలి" అన్నాడు నవ్వుతూ.

ఏడాది తిరిగే నరికి పరీక్షలు వ్రాసేందుకు సిద్ధ పడిందామె. ఆమెలో క్రమ

(మిగతా 5వ పేజీలో)

వేంకటేశ్వర గేయశతకము

తెలుగు భాషాసందనంలో ప్రబంధాది వివిధ పక్రియా పుష్పవృక్షాలలో శతక వాఙ్మయము ఒక ప్రత్యేక వైశిష్ట్యము గల సన్నజాజి లాంటిది అది సహృదయ హృదయాలను సౌందర్య సౌరభాలచేత నిరంతరము పరవశులనుజేసి అంతరంగాలలో అనవరతం రసానందం కురిపిస్తూనే ఉన్నది ఈ సన్నజాజి తెలుగుదేశంలో కాలమోని కన్నులువిప్పి ఎనిమిది దశాబ్దాలు గడచినను ఇప్పుడే వికసించినట్లున్న పరిమళాల వెదజల్లుతూ ఉన్నదా అన్నట్లు గుపిస్తున్నది.

సామాన్యుల సరళభావ పరంపరలనూ అసాధారణమేధాసంపన్నులపాండితీ కౌండిన్యమును తనలో లీనంజేసికొని కాలంపేసూన్న గాలాలను తమూషాగా తచ్చించుకుంటూ. సంఘం ఎగిలిన్న నంకళ్ళను సరి కొత్త ఉపాయంతోపేరిస్తూ అందరిని మురిపిస్తూ శతాబ్దాలుగా మనలో సంయమనంలో సహగమనంచేస్తున్న ఒక ఒక సాహితీ జీవనవంతి ఈ శతక వాఙ్మయం సంఘ సరోవరంలో వ్రతుతు పుంలోనూ విలాసంగా విహారంచేసే రాజ హంస ఈ వాఙ్మయం

ఈవాఙ్మయంలో కవి యాత్మానుభవాలు నెమళ్ళలా పురులువిప్పి కన్నిస్తాయి. కాబట్టియే ప్రతి సహృదయ స్వాంతానికిపరమ సన్నిహితంగా ఉంటాయి. ఇవి ముక్తకాలైనను ముచ్చటగొల్పు మకాయింపులుం దిస్తూ ఏకసూత్రతను ఎదలో పొదుగుకొంటాయి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాల ఆయువుపట్టులను ఇట్టే పట్టియిచ్చి, పరమాణువునుండి బ్రహ్మం దమ్ వజకు అనాథుడు శ్రీనాథుడు అనకుండా అన్నిటి నమదర్శనం నెరపుతూ వస్తు ఉన్న విశాలహృదయం గలది కాబటియే ఏ శాఖలోనులేని గ్రంథ సంఖ్యా బాహుళ్యం ఇందులో కన్పిస్తుంది ఈ విధంగా నవున విషయాలను ప్రవంచించు నీ శాఖ కొన్ని ముఖ్యనియమాలను కూడ తలిగియున్నది అని సంఖ్యాపరుటవృత్త రస భాషా సంబంధమైనది ఈ విషయా

తిరుమల శ్రీనివాసాచార్యులు

లను దృష్టియందుంచుకొని చూచినచో ప్రతిభాసంపన్నులను ప్రసిద్ధ కవులను సైన శ్రీ వేముగంటి నరసింహాచార్యులు గారు మాత్రాచ్ఛందస్సులోరచించిన "వేంకటేశ్వరవినుతి" యను గేయకృతిని-గేయ శతక మనవచ్చును

ఈ కృతిలో నూటయొక్కటి గేయములన్నవి. ప్రతిగేయంచివర "వెంకటేశ్వర" అను మకుటం ఉన్నది. వీరి గేయములలో ఏడుమాత్రలబొప్పున నడచే మిశ్రగతి ప్రయుక్తమైనది. ప్రతి చరణంలో యతియీ ప్రాసయతియీ విధిగా బాడబడియున్నది శ్రీమాన్ నరసింహాచార్యుల వారి గేయకృతిలో ఒకప్రధానముతోటు దేనికొన్నది కృతినామం వేంకటేశ్వర వినుతి సార్థకం కాబటి ఇది భక్తిశతకమనుశతకం ఇందులో కావ్యధారలే ప్రయోగింపబడినది

ఈ నియమపంచకమును తనలోబీర్చలేసికొనిన ఆచార్యులవారి "వేంకటేశ్వర వినుత" అను గేయకృతి తెలుగులో గల 2,శ గేయశతకాలలో నొక్కటి అదునికులలో నెక్కదను దొక్కని ప్రశంసను వీరు ప్రదర్శించి గేయశతక వాఙ్మయాన్ని మరింత విస్తృతం చేసినారు

శ్రీ వేముగంటి నరసింహాచార్యులుగారు ఒక చక్కని కవిగా చిరకాలంగా ఆంధ్ర దేశానికి సుపరిచితులు. ఇందు మించు 1940 నుండియే వారు కవితా రచన సాగిస్తున్నారు. ప్రబోధము వారి మొదట్ల క్రమ వికాసం సంతరించుకొంటున్న వారి కలం నుండి అమరజీవి బాపూజి కవితాంజలి. నవమాలిక, తిక్కన, వీరపూజ గోపాల కృష్ణ సుప్రభాతం (సంస్కృతం) మణికింగిలి వంటి కావ్య - ఖండ కావ్యములు వెలువడి కవితా లోకంలో వారికి మంచి స్థానమును సంపాదించి పెట్టినవి వీరికి ప్రతిభా వ్యుత్పత్తి. అల్పాక్షరాల నరిపాళ్ళలో సుందుట ఒక విశేషం మంజుల భావ మరాళాలను మధుర భాషా నరసిలో నాడించు నేర్పు ఈ కవి గారి కలంలోని బలం దీనికి వారి చక్కని కావ్యం-తిక్కనసేయ సాక్ష్యం.

శ్రీ వేముగంటి వారు ఈ గేయ శతకమును 1967లోనే రచించారు. ఇది శ్రీ వేంకటేశ్వర స్తుత్యాత్మకము. శతకారంభానికి ముందు- "మనవి"లో శ్రీ వేంకటేశ్వరస్వామివై వారికిగల భక్తిని ప్రకటింపదలచి యీ చిన్ని గేయ కృతి ని పుష్పాంజలిగా సంతరించినట్లుగా శ్రీ మదాచార్యులవారు తెలిపినారు

"మంగళ శాసనము "లో కవిగారు కావ్య ముద్రణకు సహాయ మొనర్చిన సరనులును నద్దుణ దూషణములను స్థానిక న్యాయవాదులసైన శ్రీ ఎ రాదురావుగారికి ఆయురారోగ్య భాగ్యశేయములు కృప చేసి ప్రోవుమని శ్రీ వేంకటేశ్వరుని వేడుకొన్నారు

శతకప్రారంభమున శ్రీకారము నియత మగుటచే శ్రీ వేముగంటి వారు గేయ శతకమును

శ్రీనివాస! ముకుంద కేశవ;
దీనబాంధవ! భానుదేవా!
భానునిభ తేజోనిధానా!
మౌని నన్నుత వేంకటేశ్వర!

అని మంగళ ప్రదమైన శ్రీకారమతోనే అరంభించినారు మకుటంలో "వేంకటేశ్వర" అని యన్నను ఈ శతక గేయములలో- శ్రీనివాస, ముకుంద కేశవ, భాను దేవ, నీరజోదర, జలధిశయన, జలదమూర్తి సామగాన విలోల, విశ్వమూర్తి, పరమ పురుష, సచ్చిదానంద స్వరూప, త్రిజగదీశ్వర, మాధవ - అని యనును

ముజ్జగాలను మొజ్జలో పదిలపరచుకొన్న బ్రహ్మాండ భాండమునిండి వెలుగునకంత తేజోరూపునిగను-

భువన పావనమైన గంగకు పుట్టినిల్లై వెలయు
పాదయుగముగల భానిగను
ఈరేడు లోకములేలువాడుగను
ఆ వేంకటేశ్వరుని విరాట్ స్వరూపుడైన శ్రీ మన్నారాయణునిగా పేర్కొన్నారు.

ఈ శతకంలో కవిగారు శ్రీ వేంకటేశ్వరుని రూప, గుణ, వైభవ భాన విశేషాలను ఆ ప్రభువు యొక్క దీనజన బంధుత్వమును సుతింపి - నతులు సల్పుతూ!

రకరకాలైన రమణీయాలైన రసవంతాలైన రీతులలో వర్ణిస్తారు.

-మదనకోటి సమాన సుందర!
విదిత మహామోక్షాన బంధుర!
సదయ హృదయా! మధురనామా!
సజ్జనావన వేంకటేశ్వర-!
-అంటారు వేముగంటి వారు అంత్య ప్రాసల అందాలు ఒలుకబోస్తూ.

"శేష భూధన శిఖరవాసి! వి
శేష సురుచిర మందహాసి! అ
శేష జన వర్ణిత విలాసి! వి
భూషణోజ్జ్వల వేంకటేశ్వర!
-అని గేయంలో తీయందనాలు దవి చూపినారు.

శతకంలో అక్కడక్కడ వీతన్న గారి శబ్దశోభ కన్నులకు గట్టినట్లుకన్పిస్తుంది.

—మచ్చుకు-

అరణములు, సంసార సాగర తరణములు, నిజభక్తి వర్గోద్ధరణములు నీచరణములు మత్శరణములు శ్రీ వేంకటేశ్వర! నిన్ను గొలిచిన వాడు ధన్యులు నిన్ను దలచిన వాడు మాన్యులు నిన్ను వలచిన వారు పుణ్యులు కన్న తండ్రీ వేంకటేశ్వర-
శ్రీ వేముగంటి వారు దాద సౌందర్యా

(మిగతా 5వ పేజీలో)

మావాడూ-ఆడపిల్లలు!

ఆ అమ్మాయి బుగ్గ దాకా పోనిచ్చాడు- రాప్. ఆమె కళ్ళలో ఆక్షణం ఎన్నో భయాలు!-పక్కన తప్పుకుంది. అతడు చేసింది పొరపాటు తప్పు వనని వాడు తెలుసు అందులో రోగస్టు మీద నా ప్రక్కన నడుస్తూ ఎదురుగా వస్తున్న అమ్మాయినలా చేయడం నచ్చలేదు వాకు. ఏదో చెబుదామనుకున్నాను. కాని మా వెంట నడుస్తున్న రాప్ మీద్స్-లో "వహావా"- అన్నాడు కొందరు.

"అదీ చెయ్యాల్సింది"- అన్నారు మరి కొందరు

"దేవో మిస్టర్ రావో" అన్నారు ఇంకొందరు

నేనేం మాటాడలేదు నే చెప్పదల్చుకున్న అభిప్రాయాలు "ఆకాశమ"యితే వాళ్ళు చెబుతున్నవి "భూమి" కాబట్టి రాప్ కూడా వినివించుదునే స్థితిలోలేదు పక్కవాళ్ళు ప్రశంసల గాలికి కాలర్ లేచి నిలబడింది. కాలేజి కాంపౌండులో కొచ్చేసరికి బెల్ వినబడింది అందరూ గబ గబా క్లాస్ రూం వైపు పరుగెతుతున్నారు వాళ్ళలో చెప్పన్న రాపును వెనక్కి లాగి ఒక మాట చెప్పాను.-

"నువ్వు నాతో స్నేహంగా వుండాలనుకుంటే, ఇలాంటి పనులు దయచేసి చెయ్యకు నాకసహ్యం ఇటువంటివి" -అదొలా చూశాడు నన్ను రాప్. అంతకు ముందెప్పుడూ అలా చూళ్లేదు. వినిపించుకోనట్టే నటించి క్లాసులోకెళ్ళాడు. నేను అనుసరించాను

క్లాసులో కూచున్నాక నేను అప్పుడప్పుడు గమనిసునే వున్నాను రాప్ మేడమ్ ఇచ్చే లెక్చర్ వినడం లేదు. ఏదో పాట లో లోనే గమనుస్తూ-మేడమ్ బొమ్మ గీస్తున్నారు.

"ఎవల్యూషన్ ఆఫ్ ది హార్ట్స్"- టైటు తూంది మేడమ్ గుండెలోని వివిధ భాగాలపూ బర్డ్స్, రెప్‌టైల్స్, మామిల్స్ లలోవున్న వేదాలు, హార్టివికిషన్స్ వివరిస్తుంది. కాని కొందరి హృదయాలెందుకు ఉన్నతంగా, విశాలంగా వుంటాయి-మరి కొందరి చెందుకు కుత్సితంగా, కుంచించుకుని వుంటాయి - అనుమానం వచ్చింది కాని లేచి లెక్చరర్‌ను అడగలేదు. ఎందుకంటే నారు తెలుసు ఇవాటు అమె దగ్గర లేదని.-

కాస్ అయిపోగానే రావును తీసుకెళ్ళి కాలేజి ప్రక్కనేవున్న సెంటర్ కెళ్లి అర్థగంట బోలెండాను

"ఆడ పిల్లల్ని ఏడిపించడం హీరోయిజం అనుకుంటున్నావేమోగాని, అనలు కాదు. నువ్వు నన్నుహితుడవు కాబట్టి ఈ మాతం చెబుతున్నాను. మరొక రైతే ఈ పాటికి మెహంకూడా చూడక పోదునేమో .....మన ఇండ్లలోని ఆడ పిల్లల భద్రంగా స్కూళ్ళకు, కాలేజీలకు, ఆఫీసులకువెళ్ళి రావాలి అని మన మనుకున్నకి అందరూ అలాగే అనుకుంటారని ఎందుకనుకోగూడదూ - అంటే - రామకృష్ణ పరమహంసలా పరస్త్రీని బిడ్డగా భావించలేను అని చెప్పడం కాదు గాని ఒక విధమైన పవిత్రభావం వుండాలి. ఆడకు-మగకు మధ్య ఆకర్షణ అనేది సహజం. కాని అది నీచ కోణాలోంచి పుండకూడదు"...గోలగా వున్న లేప్‌లో నేను చెప్పిన సరిగా వినివించాలన్న ఉత్కంఠతో గట్టిగా చెబుతున్నప్పుడు ఆపి, "ఏదో అయింది. అయిపోయింది, పోనియ్ బోయ్...బోయ్ టూ-టి!"— అని తన వంపుకుని తలవట్టుకున్నాడు రెండు చేతులతో

"అయిపోయిందాన్ని గూర్చి కాదు. ఇక ముందు నువ్వలా చేయగూడదు అని! ఆ.....కావాలంటే ఆధునిక నాగరికతంటూ సిగ్గువిడిచి పోజులు గొట్టే వాళ్ళ ముందు చూపు నీ పోజులు. వాళ్లను బనాయించు! సిగ్గు చెప్పుకుని బాగుపడేట్టు చెయ్యి, నా అభినందనల తల్పతాసు కాని సిన్సియర్‌గా, చూడగానే భారతీయత మళ్ళింగా తెలుగు తనం పుట్టిపడే అడపిల్లల్ని, వాళ్ళు నిన్నేమీ అనందే నువ్వు వాళ్ళని గేలిచేస్తే బావుండదు."— అంటూ చెప్పాను. ఆ సమయంలో నా ముఖంలోని రంగుల్ని చూసుకో లేక పొయ్యాను గాని, సాధ్యమయినంత సీరియస్‌గా చెప్పాను. అప్పటికే తెచ్చిన టి ముగించాడు నాది చలార పోతుందే గబ గబా త్రాగేశాను. రాప్ కళ్లు మూసుకున్నాడు. నేను చెప్పిన మాటలు గురించి ఆలోచిస్తున్నాడనుకొన్నాను. ఆ మూలనున్న రికార్డ్ ప్లేయర్‌నుండి "కోయి ఆట్ తుజూరా హృదయ్ తోడ్‌దే" ముఖేష్‌పాట వస్తున్నది. చలగాలి వీచినట్టు అలుపోగానే తేరుకుని "పాటెంత బావుంది"— అన్నాడు. అంత సేపూ నేను చెప్పిన విషయం అలావుంచి పట్టింపు లేనట్టే పాట గురించి కామెంట్ చేసినందుకు బాధగానే అనిపించింది. అయినా నా కనిపించిందే మంటే-రావుకు పాట పాడిన తీరు నచ్చిందేమోగాని, ఆ పాటలోని అర్థ వంటబట్టలేదు, అని! పక్కన అదే విషయం గూర్చి చెప్పడం మొదలట్టాను ఎలాగైనా అతని ఉద్దేశ్యం మార్చాలని! "బాబు బోరేస్తుంది వెళదాం పద" అని విసుగా లేవాడు

హోటలిముందునుంచి ఓ అరడజను మంది ఆరవిలలు సుల్తాన్‌బజార్ వైపు వెళుతున్నారు. అటు చూశాడు మా వాడైన రాప్. "కాసెలాగూలేదు గదా. వసావా అంటాడా?- అడిగాడు

నే చెప్పిన విషయం పట్టించుకోనందుకు కసిగావుంటి అంటుకో "పోసారి!" విసుగంతా మూడుకిలోలుగా నుంచి అన్నాను.

"నీకేం తెలుసు ఇండులో [illegible] అన్నట్టుచూసి వెళాడు [illegible] లైబ్రరీలోని కెళ్ళాను.

ఇంతవరకు చదివినాక, మీరు మా వాడు మిస్టర్ రాప్, ఉడి ఆకతాయిను కోపగం తప్పదు! ఎందుకంటే, రాప్ ఓ చెమికుడని.బాపుకుడని తెలియదుకాబట్టి

ఓ అరు నెలల క్రితం ఓ నాడు నేను రూంలో ఏదో పెయింట్ చేస్తున్నాను—

(మిగతా 8వ పేజీలో)

కథానిక

దేవరాజు మహారాజు

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."

కోల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!

...పొడుపైన అధునాతన దంత సంరక్షణ ఉండగా, పాత కాలపు పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం, సైన్సుమీ సైజు కోల్గేట్ టూత్ పౌడరు కొనండి ఈనాడే! నేలల తరబడి వస్తుందీ దాక దళ్ళా!

COLGATE TOOTH POWDER

చిన్న పరిశ్రమల యజమానులారా!

కొత్తవి ప్రారంభించండి, పున్నవాటిని విస్తృతపరచండి, లేదా మీ పరిశ్రమను అధునాతనం చేసుకోండి

యూకోబ్యాంక్ ఆర్థిక సహాయ కార్యక్రమంద్వారా

సొంతంగా ఒక చిన్న పరిశ్రమను ప్రారంభించుకోదానికి మీకు మంచి ప్లాను వుండివుండవచ్చు లేదా మీకు ప్రస్తుతం వున్న చిన్న పరిశ్రమను విస్తృతపరచుకోదానికి మీరు ఆలోచిస్తూ వుండి వుండవచ్చు లేదా ఆధునాతన యంత్రపరికరాలను నెలకొల్పుకోదానికి మీరు ఆలోచిస్తూ వుండివుండవచ్చు. ఇందుకు పెట్టుబడికి ఒక పెద్ద సమస్య కావలసిన పనిలేదు. మా దగ్గరికి రండి.

మీ సొంత పరిశ్రమను నెలకొల్పుకోదానికిగాని లేదా వున్నదానిని విస్తృతపరచుకోదానికిగాని లేదా ఆధునాతన యంత్రపరికరాలను సమకూర్చుకోదానికిగాని తగినంత ఆర్థిక సహాయం సమకూర్చడానికి మేము ప్రయత్నించగలము.

హెడ్ ఆఫీసు: కలకత్తా

యూకో బ్యాంక్ సంఘ శ్రేయస్సుకు మార్గదర్శి

UCO-BANK

చిత్రభూమి

సబ్సిడీతో నిమిత్తంలేకుండా నగరంలో చిత్రనిర్మాణం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారు తమ కొత్త చిత్రాన్ని ఈ నెల 7వ తేదీ నాడు చక్కటి ముహూర్తం ఆరవడంతో శ్రీ సారథి స్టూడియోలో వేసిన సెట్టుల అనంతరం మళ్లీ ముమ్మరంగా షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభమైనవి

18వ తేదీన వి.ఎస్.ఆర్. షెడ్యూల్ పూర్తికాగానే నవభారత్ వారి చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. ఈనెలవద చిత్రాల నిర్మాతగా ప్రసిద్ధికెక్కిన విశాలా పార్థ అక్కినేని నాగేశ్వరరావుతో వీరందరూ పాట్టు చిత్రాన్ని వచ్చేనెలలో ప్రారంభించబోతున్నారు. నవభారత్ వారి చిత్రం ఆగస్టు నాటికి పూర్తవగానే స్టూడియోవారు స్వంత చిత్రం ప్రారంభించబోతున్నారు

ఈ విధంగా శ్రీ సారథి స్టూడియోకు నిత్యోత్సవం కార్యక్రమం ఏర్పడనది.

అచటల అంతా స్టూడియోలోకూడా పెద్దమార్పులేకుండా నిర్మాణకార్యక్రమం చప్పుడిగా సాగుతూనే ఉన్నది.

చలనచిత్రాల సబ్సిడీ పథకం రద్దయిన తర్వాత ఇక హైదరాబాద్‌లో చిత్రపరిశ్రమ మూతపడినట్టేనని అనుకున్న వాళ్లకు ఆశాభంగం తప్పలేదు.

ప్రభుత్వం ఇనుమన్న సబ్సిడీ ఇక్కడ చిత్రాలు నిర్మించడానికి అయ్యే అదనపు ఖర్చులో కొంతభాగం మాత్రమేనని, దాని వల్ల నిర్మాతకు పెద్దగా లాభం ఏమీలేదని నిర్మాతలు మొదటినుండి అంటూనే ఉన్నారు చెబుతిన్న చిత్రాలు నిర్మాణంకు ఇబ్బడికొంత చేయాలా ఉండవచ్చుగాని భారీచిత్రాలను నిర్మించి భారీలాభాలుసంపాదించేవారికి ఇది పెద్ద ఆకర్షణకాదు. చాలామంది చోటాయి నిర్మాతలుకూడా ఈ మాటే అంటూవచ్చారు

అందుకే ఇప్పుడు హైదరాబాద్ నిర్మాతలుగా భావించబడుతున్నవారు ప్రభుత్వం సబ్సిడీ ఏ ఏ కారణాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉన్నప్పటికీ, సబ్సిడీ ఇచ్చినా ఇవ్వకపోయినా తమ కార్యక్రమాలను. స్థానాలను మార్చుకునేది మాత్రం లేదన్న నిర్ణయానికి వచ్చినట్టు కనబడుతున్నది

ప్రభుత్వం కూడా సబ్సిడీ పథకానికి [illegible] పథకం ఏదైనా వ్రాయాలని గట్టిగా యోచిస్తున్నది. తమకు త్వరలో చలనచిత్ర అభివృద్ధి మండలిని నమోదుపరచి ఆ పథకానికి నిర్దిష్టరూపం ఇచ్చి ప్రకటిస్తే పరిశ్రమవారు తీసుకున్న నిర్ణయానికి బలంచేకూర్చి రాజధానిలోపం శ్రమస్థిరపడడానికి దోహదం చేకూరుతుంది.

జోహార్ కొత్తచిత్రం "జోయ్ బంగ్లాదేశ్"

"జోయ్ బంగ్లాదేశ్" పేరుతో ఐ.ఎస్ జోహర్ నిర్మిస్తున్న చిత్రంలో బంగ్లాదేశ్ నటి కాజేరీచౌదరి నటిస్తుంది

కలకత్తాలో బంగాదేశ్ ప్రతినిధి హుసేన్ అలీ ఈ చిత్రం షూటింగుకు కలకత్తాలోనే త్వరలో ప్రారంభోత్సవం చేస్తారు

పశ్చిమ పాకిస్తాన్ సైనిక ముష్కరుల దౌష్ట్యాలకు గురైన తూర్పు బెంగాల్ మునం కుటుంబం గాథను వివరించే ఈ చిత్రం భారతదేశంలోనికి శరణార్థుల తరలిరాకను ప్రధానంగా ప్రతిబింబిస్తుంది. కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీతం సమకూరుస్తారు.

వివిధ ప్రదేశాలలో 12 కెమెరాలతో చిత్రీకరిస్తారు.

రచయిత, నిర్మాత, దర్శకుడు ఐ.ఎస్ జోహర్ చిత్ర నిర్మాణంకోసం మూడున్నర లక్షల రుణసహాయం కోసం ఫిలిమ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు దరఖాస్తు పెట్టుకున్నారు

ఈ రంగుల చిత్రానికి ముదిఫిలిమ్ ఇవ్వడానికి భారతీయ చలనచిత్ర ఎగుమతి సంస్థ హామీ ఇచ్చింది.

* * *

కొత్త సంస్థ పద్మజ్యోతి చిత్రనిర్మాణ సన్నాహాలు

అశేష ప్రజల ఆదరణ పొందిన 'భామా విజయం' వంటి విజయవంతమైన చిత్రాన్ని సమర్పించిన శ్రీసోమశేఖరరావు గారు ప్రయోజనాత్మకమైన ఒక చక్కని చిత్ర నిర్మాణానికి మే నెలలో ప్రారంభోత్సవం చేస్తారు.

పద్మజ్యోతి ఎంటర్ ప్రయిజెస్ బ్యానర్‌తో నిర్మింపబడుతున్న ఈ తొలి చిత్రానికి మూడు తరాలకు చెందిన కథను చిత్ర రంగంలో పలు శాఖల్లో ప్రావీణ్యం సంపాదించిన నిర్మాత సోమశేఖరరావు స్వయంగా రచించారు.

వదునైన వసంతైన మాటలను వినినెట్టి వ్రాస్తున్నారు

పేపర్ వర్క్ పూర్తికాగానే నటీనటుల్ని, సాంకేతిక నిపుణుల్ని ఎన్నుకొని త్వరలో షూటింగ్ ప్రారంభించడానికై చురుగుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

మధు మూవీస్ వారి "కళ్యాణమంటపం" చిత్రంలో శోభన్‌బాబు, కాంచన

మానవతావిలువలులోపించిన సమకాలీన చలన చిత్రాలు

—అక్కినేని

చలనచిత్ర పరిశ్రమ ఎంతగా పురోగమించినప్పటికీ మానవతా విలువలవ్యాప్తికి గానీ, సముద్ధరణకుగానీ ఈ కళలోద్భవం లేదని అక్కినేని నాగేశ్వరరావు ప్రాచీన మూకీ చిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేసూ అన్నారు

నేటి ఫిలిములలో లేని పెక్కుఉన్నత విలువలు ఈ మూకీ చిత్రాలలో ఉన్నాయని కాల్పనికమేకాక ఇవి అంతరించాయనీ అంత మాత్రాన ఫిలింపరిశ్రమ పురోగమించలేదనీ, టెక్నికలర్, సినిమాస్కోప్ స్టీరియో ఫోనిక్‌సౌండ్ ఈ విధంగాసాంకేతికంగా బాలా అభివృద్ధి సాధించినదని నాగేశ్వరరావు విపరించారు

నేటి ఫిలిములలో శ్రావ్యమైన సంగీతం ఉంది. కంటికింపైన దృశ్యాలు; కిట్టుమిరుమిట్టుగొలిపే దృశ్యాలు ఉన్నాయి ఫొటోగ్రఫీలో ఎడిటింగ్‌లో ఎంతో నైపుణ్యం చూపుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే నిర్మాణ పద్ధతి సాంకేతిక నైపుణ్యంలో అనూహ్యమైన ప్రగతి సాధించారు కానిఈ విజయాలుతెరవెనుకకుపారజూసినవక్షంలో అకారంకోసం పడుతున్న ఈ తాపత్రయంలో ఆర్యాటంలో అంతస్సును విస్మరించారు.రూపంకోసం ప్రాకులాడుతూ వస్తువువిషయం పూర్తిగా మరచిపోయారు. అని నాగేశ్వరరావు అన్నారు ఆయన ఇంకా ఇలా అన్నారు.

"సాంకేతిక అభివృద్ధి అనేది బాలా ముఖ్యమైనదే అయితే ఈ రంగంలో ఎన్నో అద్భుత విజయాలు సాధించినప్పటికీ మానవ విలువలను ప్రోత్సహించి ఉత్తేజపర్చే దిశలో ఒక్క అడుగయినా ముందుకు వేయలేదు.అదే నేటి ఫిలిమ్ పరిశ్రమ దురదృష్టం – దీనికోసమే తిరిగి మూ చిత్రాలను ఆశ్రయించవలసి వస్తున్నది. చూడవలసివస్తున్నది.

"ఆనాడు ఈ సాంకేతిక నైపుణ్యం గానీ, సౌకర్యాలుగానీ ఇంతగా అభివృద్ధి చెందిన యంత్రాలు, పద్ధతులుగానీ లేవు. చిత్రంలో రంగులు లేవు శబ్దం లేదు మాటలు పాటలు లేవు. కాని ఇవేవీ లేకపోయినా ఆ చిత్రాలు చిరస్మరణీయాలు. నాడే కాదు నేడు కూడా ఆ చిత్రాలే మనకు ఆదర్శంగా ఉన్నాయి." అని శ్రీ నాగేశ్వరరావు అన్నారు

అమెరికా సమాచారశాఖ న్యూయార్క్ మాడర్న్ ఆర్ట్ మ్యూజియమ్ వారు ఏర్పాటుచేసిన ఈ మూకీ చలన చిత్రోత్సవం నారాయణగూడా వి.యం.సి.ఏ.లో ఈ నెల 21 వ తేదీవరకు సాగుతుంది.

"కళ్యాణ మంటపం" ప్రత్యేక ప్రదర్శనం

మధుమూవీస్ పతాక వి. మధుసూదనరావు నిర్మించిన "కళ్యాణమంటపం" వర్ణచిత్రాన్ని శనివారం ఉదయం వెంకటేశ్ థియేటర్‌లో ప్రత్యేక ఆహ్వానితులకు చూపారు మంత్రులు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, కళా, సాంస్కృతిక, పత్రికారంగాల ప్రతినిధులు హాజరైనారు

చిత్ర ప్రదర్శనకుముందు మధుసూదనరావు స్వాగతమను ఆదిసుండి ప్రోత్సహిస్తూ వస్తున్న ప్రముఖ చిత్రనిర్మాత దుక్కిపాటి మధుసూదనరావును నవయుగ వంపిణీ సంస్థఅధినేత కాటగడ్డ శ్రీనివాసరావును, జెమినీసంస్థ ప్రతినిధి అనంత కృష్ణన్‌ను, చిత్రంలోని నటీమణులు అంజలి, కాంచనలను పుష్పమాలాలంకృతులుచేసి అందరికి కృతజ్ఞతలు తెలిపారు

వంపిణీదారుల తరపున శ్రీ సారథి స్టూడియో నిర్వాకులు దుర్గాప్రసాదరావు దర్శకనిర్మాత వి మధుసూధనరావుకు పూలమాలవేసి ఆయన ఇంకా ఎన్నో ఉత్తమచిత్రాలు తీసారన్న ఆశాభావం వ్యక్తపరచారు

ఈ చిత్రం ఈ నెల 25వ తేదీనాడు రాష్ట్రవ్యాప్తంగా వ్యాపార ప్రదర్శనకు విడుదలవుతున్నది

కాంచన శోభనబాబు నాయికా నాయకులుగాకల యీ చిత్రంలో గుమ్మడి,అంజలి జగ్గయ్య ఇతర ముఖ్యపాత్రధారులు. నిర్మాత దర్శకుడు వి మధుసూదనరావు ఆదినారాయణరావు సంగీత దర్శకుడు

* * *

'మర్యాద' ఈనెల 25వ తేదీన విడుదల

లలితకళామందిర్ వారి "మర్యాద" చిత్రం ఈనెల 25వ తేదీనాడు ఆంధ్ర నగరాలలో విడుదలవుతున్నది. మాలాసిన్హా రాజ్‌కుమార్, రాజేష్‌ఖన్నా ముఖ్యభూమికలు నిర్వహించిన ఈ చిత్రం కవల అమ్మాయిలగాథ అరబిందోసేన్ దర్శక నిర్మాత, కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీత దర్శకులు, ఆనంద్‌బక్షీ గేయ రచయిత.

"మర్యాద" హిందీ వర్ణ చిత్రంలో రాజ్‌కుమార్, రాజేష్‌ఖన్నా

పథ్నాలుగేళ్ల క్రితంతయారైన వైద్యచిత్రానికి సర్టిఫికేట్

వైద్యశాస్త్రానికి సంబంధించి భారతదేశంలో తొలిసారిగా డాక్టర్ వి.ఎన్. శిరోడ్కర్ నిర్మించిన చిత్రం "ట్యూబర్ క్లాస్సిస్" మనదేశంలో ప్రదర్శించడానికి అనుమతి లభించేటప్పటికి 14 సంవత్సరాలు పట్టింది. సెన్సార్‌బోర్డు సర్టిఫికేట్లు ప్రదానంచేసిన 24 గంటలలో డాక్టర్ శిరోడ్కర్ పరలోకగతులైనారు ఈ సంవత్సరం మార్చి 5న సెన్సార్‌బోర్డువారి సర్టిఫికేట్లు లభించినది.

ఈ లోపల సుమారు 40 దేశాలలో వైద్యశాస్త్ర నిపుణులు యీ చిత్రాన్నిసందర్శించారు.

శస్త్రచికిత్సలో డాక్టర్ శిరోడ్కర్ కనిపెట్టిన ఒక కొత్త పద్ధతిను ప్రదర్శించే యీ చిత్రానికి ఆయనే స్వయంకామెంటరీ ఇచ్చారు. భారత ప్రభుత్వం సర్జరీలో ఆయన సాధించిన ఘనవిజయానికి గుర్తింపుగా పద్మవిభూషణ్ బిరుదు నిచ్చింది.

ప్రాసెసింగ్ కోసం స్విట్జర్లాండ్‌కు తీసుకువెళ్లడం తొలి భారతీయ వైద్యశాస్త్ర చిత్రం భారతదేశంలో ప్రదర్శించడానికి సెన్సార్ బోర్డుకు అభ్యంతరకరమైనది

డాక్టర్ శిరోడ్కర్ తన చిత్రాన్ని 14 సంవత్సరాలక్రితమే న్యూయార్క్‌లో వైద్యశాస్త్ర నిపుణుల ముందు ప్రదర్శించారు. మన దేశంలో ఈ నెల 10న బిర్లాహాలులో మొదటిసారిగా ప్రదర్శించారు.

ఫిలిమ్స్‌డివిజన్‌వారు డాక్టర్‌శిరోడ్కర్ పై ఒక16 ఎం.ఎం.రంగు ఫీచర్ ఫిలిమ్‌ను కూడాతయారుచేశారు. గోవింద్ నరయ్యా దర్శకత్వం వహించారు.

* * *

కన్నడ చిత్రాలకు కన్సెషన్

ఉన్నత ప్రమాణాలుగల చిత్రాలకు మాత్రమే సబ్సిడీ ఇవ్వాలని మే 1న జారీ చేసిన ఉత్తర్వునాటికి నిర్మాణంలో ఉన్న చిత్రాలకు కొత్త నిబంధన వర్తించకుండా పూర్వంమాదిరి సబ్సిడీసౌకర్యం కన్సెషన్ ఉండగలదని మైసూరుగవర్నర్ శ్రీ ధర్మవీర ఒక ప్రకటన చేశారు.

* * *

గుజరాతీ చిత్రానికి మాస్కో ఆహ్వానం

మాస్కోలో జూలై 19 నుండి ఆగస్టు 2 వరకు జరుగనున్నన్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పోటీకి కాక కేవలం ప్రదర్శన నిమిత్తం "కంకు" అనే గుజరాతీ చిత్రానికి ఆహ్వానం వచ్చింది.

భాస్కర్ మీనన్

కేపిటల్ రికారు కంపెనీ అధ్యక్షులుగా భాస్కర మీనన్

హాలీవుడ్‌లోని కేపిటల్ రికార్డుకంపెనీ డైరెక్టర్లలోద్దు అధ్యక్షపదవికి ఒకభారతీయుడు శ్రీ భాస్కరమీనన్ ఎన్నిక అయ్యాడు.

కేపిటల్ రికార్డ్స్ అధ్యక్షులుగా నియమితులైన శ్రీ భాస్కర్ మీనన్ గ్రాంఫోన్ కంపెనీ ఆఫ్ ఇండియాకు వైస్ఛైర్మన్‌గాను, మేనేజింగ్ డైరెక్టరుగాను పనిచేశారు

కేపిటల్ రికారు కంపెనీ అధ్యక్షులుగా నియమితులైనప్పుడు శ్రీ మీనన్ అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఇ.ఎం.ఐ లిమిటెడ్‌కు డివిజనల్ డైరెక్టరుగాలండన్‌లోఉన్నారు ఆ హోదాలో ఆయన ఇ.ఎం.ఐఅనుబంధ సంస్థలను స్కాండినేవియా, గ్రీను టర్కీ మధ్యప్రాచ్యం, ఆఫ్రికా లాటిన్ అమెరికా ఆసియాలో విస్తరింపజేశారు

ఇండియా గ్రాంఫోన్ కంపెనీలోను కేపిటల్ రికార్డు కంపెనీలో ఇ.ఎం.ఐ కి అధిక వాటాలున్నాయి. జపాన్‌లోని టోషిబా మ్యూజికల్ ఇండస్ట్రీస్‌లో ఈ కంపెనీ ఉమ్మడిగా పరిశ్రమను అభివృద్ధి పరచడానికి కూడా శ్రీ మీనన్ కారకులు.

కోనసీమలో నిర్మిస్తున్న చిత్రం 12 రీళ్లు తయారు

ఎం.ఎల్.ఎస్. ప్రొడక్షన్స్ వారి "పెళ్లి బాగులోడు" చిత్రం 12 రీళ్లకు పైగా సిద్ధమైంది. వలువల కొత్తదారితో పూర్తిగా ఔట్‌డోర్‌లో కోనసీమ ప్రాంతంలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయచంద్ర, సలీమా, గౌతమ్, లీలారాణి రత్నగిరి, బాలం, మాస్టర్ ఆదినారాయణ శేషగిరిరావు మొదలగువారు నటిస్తున్నారు జనార్దనరావు ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడు బ్రహ్మానందం సంగీత దర్శకుడు. మంగళంపల్లి రంగారావు దర్శక నిర్మాత, ఆగస్టులో దీనిని విడుదలచేయాలనుకుంటున్నారు

మావాడు-ఆడపిల్లలు?

(3వ పేజీ తరువాయి)

ఉన్నాంగా?— నవ్వుకాకున్నా నవ్వాను. "ఈ రెండు మూడు రోజుల్నుండి మాధవీలత మాట్లాడ్డంలేదు. కారణం ఏమిటని అడగా అడగ్గా నిన్న చెప్పింది.

రిక్షాలో వెళుతున్నప్పుడు మన క్లాస్‌మేట్ చంద్రం డిసెక్షన్ బాక్స్‌లోని సీసర్‌తో వెనక నుంచి జడ రిబ్బను కత్తిరించి, ప్రారంభోత్సవం చెయ్యనా అన్నాడట. నేనూ చంద్రం కలసి తిరగడం ఆమె బాలా సార్లు చూసింది. కాని నాకు ఆమెకు ఉన్న "ఇది" వాడికి తెలియదు అందుకే ఆమె నన్ను కూడా నమ్మడం లేదు"—ముఖమంతా ఎర్రగా అయింది. బాగా దెబ్బతిన్నాడనిపించింది.

రావ్ మళ్లీ చెప్పడం మొదలెట్టాడు" రాత్రి పడుకున్నాక నిద్రపట్టలేదు ఆనాడు క్లాస్‌లో నువ్వు చెప్పిన విషయాలు టేప్ రికార్డర్‌లాగా వినిపించాయి అంతాఎలాగో "పి"లయ్యాను ఏదో నిజం తెలుసుకున్నట్టయింది ..."

"జ్ఞానోదయమయిందా?—" అన్నాడు మా వాడ సీరియస్‌నెస్ పొగొడదామని...

"ఆఁ...ఈ పెంవరమెంటల్ ఎంటర్‌టెయిన్ మెంట్స్ కొరకు పాకులాడ్డం నిజమే" అన్నాడు బాధపడుతూ బాలా సేపు ఇద్దరం మాట్లాడలేదు- తరువాత అన్నాడు.

"నీలాగే మంచి పోయిటి; చదవడం, క్లాసికల్ మ్యూజిక్ వినడం లాంటివి అలవర్చుకుంటాను. 'కళ' హృదయ సౌందర్యాన్ని పెంపొందిస్తుందన్నావు నీవోసారి నిజమే కాబోలు.

"సరే ఎలాగో నే చెప్పిన మర్కులు నీ మనసు కెక్కాయి నారదేవాలు.రచయితగా ఆనందంతృప్తి బాలు నాకు" అన్నాను. మొదటి పీరియడ్ ఎలాగూ అయిపోతుంది రెండో పీరియడ్‌కు ఇంకా టైముంది

"రోజుకో గులాబి తెంపి, నీ 'ఆమె' కిచ్చే వాడివి గదా! ఇవాళ తెంపలేదా? అడిగాను.

"లేదు ఇవ్వాల్టినాలో నిన్నటి నేను లేదు. ఆ పూలు అక్కడుండనే ఎంతో అందంగా వున్నాయి... అన్నట్టూ నీకు "జబ్ దిల్‌హి టూట్‌గయా. హంటీకే క్యాకరేంగె" సైగల్ పాట వచ్చుకదూ! రానీవ్వు అంటూ తెల్లకాగితం ముందుంచాడు

నా ముఖం రంగు కూడా అలాగే అయింది

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

రామచంద్రాపురం: హైదరాబాద్–32

(సివిల్ ఇంజనీరింగ్ శాఖ)

టెండర్ నోటీసు నెం: 7/71

రామచంద్రాపురంలో దిగువ తెల్పిన అంశములలో అభిలాషగల పార్టీలనుండి జోనల్ ఇంజనీర్ (సివిల్) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రామచంద్రాపురం హైదరాబాద్-32 (ఆ ప్ర) వారు: బిడ్డింగు ఎడుగుగా పేర్కొన్న ప్రకారం 6-7-71 తేదీ మధ్యాహ్నం 15-00 గంటల వరకు సీల్ టెండర్లు కోరుచున్నారు. టెండర్లు జోనల్ ఇంజనీర్ (సివిల్) కార్యాలయంలో అదేరోజు 15-05 గంటలకు తెరుస్తారు

వరుస సంఖ్య	పని వివరం	ధరావతు పైకం	కాలు గడువు	టెండర్ సెట్ ఖరీదు
	రామచంద్రాపురం బి హెచ్ ఇ ఎల్. ప్రాంతంలో దిగువ పనులు చేయుట			
1.	జోన్ 'ఎ'లో గడ్డి మేపుట, కోయుట (సుమారు 287 ఎకరాలు)	రు: 50/-	6 నెలలు (1971 జులై నుండి డిసెంబర్ వరకు)	రు: 2-10 పైసలు
2.	జోన్ 'బి'లో గడ్డి కోయుట (సుమారు 810 ఎకరాలు)	50/-	" "	" "
3.	జోన్ 'సి'లో గడ్డి కోయుట (సుమారు 405 ఎకరాలు)	80/-	" "	రు: 5-15 పైసలు
4.	జోన్ 'డి'లో గడ్డి మేపుట, కోయుట (సుమారు 780 ఎకరాలు)	50/-	" "	రు: 2-10 పైసలు
5	నర్సరీ ప్రాంతంలో గడ్డి కోయుట (సుమారు 60 ఎకరాలు)	80/-	" "	రు: 3-10 పైసలు

నోటు: 1. ధరావతుపైకం లెల్పించని టెండరు నిరాకరించబడును.
2 ఏకారణం చూపక ఏటెండరయిన లేదా అన్నిటెండరు నిరాకరించుటకు లేదా ఏటెండరయిన లేదా కొంతభాగం అంగీకరించుటకు దిగువసంతకం చేసినవారు హక్కుకలిగి వున్నారు.
3. టెండరు డాక్యుమెంట్లు సరఫరాకు మనియార్డర్లు, ఎకౌంట్స్ ఆఫీసర్ - భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, రామచంద్రాపురం, హైదరాబాద్-32 చెల్లించునటుగా పంపవలెను. పోస్ట్ పోషల్ ఆర్డర్లు పంపేయెడల అట్టి వాటిని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రామచంద్రాపురం, హైదరాబాద్-32 వారిపేర ప్రాసిపంపవలెను.
4. టెండర్ డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసిన యెడల అదనంగా ప్రతి టెండరుకు రు. 5/- టెండరు డాక్యుమెంట్లు ఖరీదువెంట పంపవలెను. ఈ పైకం పోస్టేజీల కింద వినియోగించబడును.
5 జోన్ ప్రదేశాలు జోనల్ ఇంజనీర్ (సి) ఆఫీసులో పనివేళల్లో లభించే ప్రాంతాలలో చూడవచ్చును
6. టెండర్ డాక్యుమెంటు 28-6-71 నుండి 5-7-71 తేదీవరకు ఆఫీసు పనివేళల్లో అమ్మబడును.

టి. డి. కృష్ణమూర్తి

జోనల్ ఇంజనీర్ (సివిల్)

బహు నమ్మకంగా
పనిచేయడానికి
కోరండి AMCO
అధిక శక్తిమంతమైన
ఆమ్‌కో బ్యాటరీనే
AMCO
దాదాపు 40 ఏళ్లుగా అన్ని రకాల పరీక్షలకు నిలిచిన
ఆమ్‌కో బ్యాటరీస్ లిమిటెడ్,
బెంగుళూరు-2
AM-MRG-
సేల్స్, సర్వీసు: ఆమ్‌కో బ్యాటరీస్ లిమిటెడ్ 158 మౌంట్‌రోడ్
ఫోన్: 81221 తంతి, AMCOBAT * 282 భవనాషిరోడ్ కోం
ఫోన్: 24866 తంతి: AMCOBAT * XIII/320, 322 రై
(టిమూర్-1 కేరళ) ఫోన్: 2695 తంతి AMCOBAT

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి:-
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భపోషణకు, సుఖప్రసవమునకు
గర్భరక్షక్
పేశీళ్ళకు, పులబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
68 సంవత్సరములకుపైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-14
ఏజెంటు
(సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్):
విజయవాడ

"సిసింద్రీ చిట్టిబాబు"

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ వారి "సిసింద్రీ చిట్టిబాబు" కథలో కథనంలో కొంతకొత్త దనంతల చిత్రం పదేళ్లబాలుడు చిట్టిబాబు ఈ చిత్రంలో హీరో, అల్లరి చర్యలలోనే కాక చదువు సంధ్యలలో కూడా చురుకైన వాడు. అన్న రాము అంటే ప్రాణం. ప్రక్కింటి సీత అంటే చెప్పరాని అభిమానం వారిద్దరికీ మనసులోని మాట విప్పిచెప్పుకోడానికి సావకాశం కల్పించరచేగాక, పెళ్లి పెద్దగా వ్యవహరించి ముహూర్తం పెట్టించి కామయ్య కారణంగా ఆగిపోతుందనుకున్న పెళ్లినిఅదేముహూర్తానికి జరిపిస్తాడు. కుర్రమేస్టారు కోరికపై కామయ్య తూతుడు గజలక్ష్మితో ఆయన పెళ్లి కూడా జరిపిస్తాడు.

ఈ లోపల అన్నా వదినెలకు ఒక పాపపుడతాడు. పాపపై మక్కువ పెంచుకున్న చిట్టిబాబు చదువును అశ్రద్ధచేస్తాడు అన్న మందిపడి పాపను అనాథాశ్రమంలో చేర్పిస్తానని బెదిరిస్తాడు. చిట్టిబాబు శ్రద్ధగా చదివినా కామయ్య కుట్రవల్ల పరీక్షలో తప్పుతాడు. పరీక్ష తప్పడమన్నది కథలో క్లయిమాక్స్‌కు నాంది ఇక్కడి నుండి కథ మామూలు సినీ సంప్రదాయం ప్రకారం నడక ప్రారంభిస్తుంది.

"పాప లేనిదే నేను బ్రతకలేను" అంటాడు చిట్టిబాబు, అనాథాశ్రమంలో చేర్పిస్తే ఎట్లా? అందుకు అర్ధరాత్రి పాప నెత్తుకుని రంగాపురం నుండి పారిపోతాడు పడవపాట. బొమ్మల పాట, వీధి నృత్యాల పాట. రౌడీలతో స్టంటు,కల్లు పాకదృశ్యం అయిన తర్వాత చిట్టిబాబు ఉనికి రాముకు తెలుస్తుంది రాముతాడికొండరాగా చిట్టిబాబు మళ్లీపాపతోపరారైకాలినడకనకొండ క్రిస్టో ప్రయాణం సాగించి అమరావతిచేరి గుడి గోపురం ఎక్కుతాడు. పాపను అనాథాశ్రమంలో చేర్పించనని చెప్పి దిగిరమ్మని అన్నకోరగా అనుమానంతీరి దిగిరాబోయి అక్కడినుండిపడి ప్రాణాలు కోల్పోతాడు

'చిట్టిబాబు! మళ్లీ జన్మ ఎత్తి వరంగల్‌లో లక్షాధికారి శ్రీపతి ఇంట్లో పుడతాడు బిడిపిల్లలునాగార్జునసాగర్ అమరావతి విహారయాత్రకు వెళ్లినప్పుడు చిట్టిబాబుకు పూర్వజన్మస్మృతి వస్తుంది అయితే ఈజన్మలో విషయాలన్నీ మరచిపోతాడు. ఇది సహజమే అని అనుమానించేవారికి ఈపద్య పత్రికలలో ఇటువంటి వారలు వచ్చాయని డాక్టర్‌చేత సమాధానం చెప్పించారు. చివరకు పాప అనే ప్రేమపాశంతో రెండు జన్మలతాలూకు బంధువులను ఒకచోటచేర్చి కథను సుఖాంతం చేశారు.

కథప్రథమార్థం చిత్రీకరణ చక్కని పల్లటూరి వాతావరణంలో సహజమైన రీతిలో సాగిపోతుంది విషాదనాయికగా మానసలోపడిపోతున్న శారదకు నిర్మాత తమ్మారెడ్డికృష్ణమూర్తి పుష్టైన పాత్ర నిచ్చి ఆమె నటనా కౌశలం చూపడానికి అవకాశం ఇచ్చారు.

ఆ అవకాశాన్ని శారద చక్కగా వినియోగించుకున్నది శోభన్‌బాబు కూడా మామూలు తరహాకు భిన్నమైన పాత్రలో చక్కగా నటించాడు సీత తండ్రిగా గుమ్మడి, దుష్టుడుగా జానయ్య, కుర్రమేస్టారుగా రాజబాబు, అతి సహజమైనా నటనను ప్రదర్శించారు హాస్యరసాన్ని కూడా వసందెన రీతిలో పోషించారు. చిన్న పాత్రధారులు కూడా పాత్రలను చక్కగా పోషించారు మేస్టారు విద్యుదారాలు గజలక్ష్మిగా తరకు పరిచయమైన కొత్తనటి నాగశ్రీ వృద్ధిలోకి రాగలదని నిరూపించుకున్నది. మాస్టర్ ప్రభాకర్ గురించి విడిగా చెప్పనవసరమేలేదు

సాంకేతికంగా చిత్రం చక్కగా ఉన్నది మూడుబోట్ల రంగుల దృశ్యాలు కూడా ఉన్నాయి. ఎ. ఆర్. కె, మూరి ఛాయాగ్రహణ దర్శకుడు. చలపతిరావుకూర్చిన సేవ్యక సంగీతంబాగున్నది. సుశీలపాడిన చిట్టిబాబు చిన్నారిబాబు పాట కూడా బాగున్నది. గండిపేట తెగిందన్న పదంతిని తీసుకొని నారాయణరెడ్డి వ్రాసిన మరోపాటను నాగేశ్ జ్యోతిలక్ష్మితో సినీ సంప్రదాయపు వీధి నృత్యంగా చిత్రీకరించినా మెప్పించే విధంగా ఉన్నది.

ద్వితీయార్ధాన్ని బాగా కుదించితీసే మరింత రక్తికటడానికి అవకాశమున్న ఈ చిత్రానికిదర్శకుడు వినినెట్టి దర్శకుడు అక్కినేని సంజీవి.

ఆమోదిత బిస్కీ డీలర్
SCHOOL
స్కూళ్ళ యూనిఫారం పస్త్రాలన్నీ లభిస్తాయి
తుంగస్వామి
క్లాత్ మర్చంట్
దిల్షాద్ టాకీస్ ఎదుట, సుల్తాన్‌బజార్, హైదరాబాద్
ఫోన్: 43510.
కంట్రోల్ ధర
(A.A.)